

# GVMC *e-Newsletter*

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- June 2018*



**Honorable Minister for MAUD Dr Narayana reviewing with Municipal Commissioner & staff at GVMC Conference Hall**

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి

- రాష్ట్ర మానవవనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు

- ఐదవ వార్డు వాంబే కాలనీలో సోమవారం ఆకస్మిక పర్యటన
- అపారిశుధ్య పరిస్థితులు చూసి ఆశ్చర్యపోయిన మంత్రి
- తక్షణం పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశం

జివియంసి జోన్-1 ఐదవ వార్డు లోని వాంబే కాలనీని రాష్ట్ర మానవవనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు సోమవారం కమిషనర్ హరినారాయణన్ తో కలసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాంబే కాలనీ పారిశుధ్యం సక్రమంగా లేకపోవడాన్ని చూసి ప్రజారోగ్య, పారిశుధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు. మురుగునీటిని కాలువల ద్వారా బయటకు పంపించాలని పేర్కొన్నారు. ఆదేవిధంగా కాలనీ గృహాలు శిధిలావస్థలో ఉన్నందున గృహాలు మరమ్మత్తు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరిగి ఇళ్ళను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యటనలో జివియంసి కమిషనర్ హరినారాయణన్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



***MP K.Haribabu and MLA East V.Ramakrishna Babu inaugurating the parks.***




***Gvmc commissioner Sri Hari Narayanan inspecting with other officers of GVMC and instructing them to take proper care for seasonal diseases & Sanitation of our City.***






**_Nava Nirmana Deeksha_**



***Children's enjoying HEXI Bicycles at RK Beach.***

## సైక్లింగ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కమిషనర్ హరినారాయణన్

- సైక్లింగ్‌తో ఆనందించండి
- 100 సైకిళ్ళతో నాలుగు చోట్ల హెక్సీ సైకిళ్ళు
- సైక్లింగ్ శరీరంలోని కొవ్వు కరగడానికి దోహదం
- సైక్లింగ్‌ను అభిమానించండి, ప్రేమించండి
- స్మార్ట్‌సిటీ బైక్ షేర్ ప్రాజెక్టు ప్రారంభం
- వై.యం.సి.ఏ, కాళీమాత టెంపుల్, పాండురంగాపురంలలో
- హెక్సీ మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి
- వినియోగించండి - తిరిగి అందజేయండి

సైక్లింగ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకొనేలా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. స్మార్ట్‌సిటీ బైక్‌షేర్ ప్రాజెక్టును శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సైక్లింగ్‌తో ఆనందించవచ్చునని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చుననిఅభిలషించారు. బీచ్ రోడ్‌లో నాలుగు కేంద్రాలలో 25 సైకిళ్ళ చొప్పున ఉంచడం జరిగినట్లు తెలిపారు. వై.యం.సి.ఏ, పాండురంగాపురం, కాళీమాత టెంపుల్ ప్రాంతాలలో ఉంచారని తెలియజేశారు. ఆరోగ్యం, ఆనందం కోసం సైక్లింగ్‌ను అభిమానించాలని, ప్రేమించాలని కోరారు. ప్రజలు సైక్లింగ్ కోసం హెక్సీ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తాళం ఓపెన్ చేయాలని, వినియోగం అనంతరం ఏదో ఒక స్టేషన్‌లో తిరిగి అందజేయాలని పేర్కొన్నారు. ఇందుకోసం స్మార్ట్‌సిటీ సిబ్బంది ఉ ంటారని, వారి సలహాలు, సూచనలు పాటించాలని పేర్కొన్నారు. సైక్లింగ్ ఉచితమని వెల్లడించారు. అనంతరం సెంట్రల్ మీడియాన్లను పరిశీలించి మొక్కలు, ల్యాండ్ స్కేపింగ్ సక్రమంగా నిర్వహించాలని ఏడి(హెచ్) దామోదర్, ఇ.ఇ సుధాకర్, మొహర్‌బాబు, ఏ.ఇ ఆనంద్, పి.యం.యుకన్సల్టెంట్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



***GVMC Olympic Day RUN at RK Beach on 23.06.2018***

## ప్లాస్టిక్‌ను తరిమికొడతాం - పర్యావరణాన్ని పరిరక్షించండి

- స్వచ్ఛ విశాఖ అంబాసిడర్స్ కన్వీనర్ ప్రొ.వి.బాలమోహన్‌దాస్

నగరంలో ప్లాస్టిక్ లేకుండా తరిమికొట్టాలని - పర్యావరణాన్ని పరిరక్షించాలని స్వచ్ఛ విశాఖ అంబాసిడర్స్ కన్వీనర్ ప్రొ. వి.బాలమోహన్‌దాస్ పేర్కొన్నారు. ప్రతి రెండవ, నాల్గవ శనివారాలలో జివియంసి, స్వచ్ఛ అంబాసిడర్స్ ప్రజలను చైతన్యవంతం చేయడానికి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు, సిబ్బంది, షాపుల వారిని ప్లాస్టిక్ వలన జరిగేహాని గురించి వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని మనమే తగ్గించాలని, భక్తులకు తెలియజెప్పి వినియోగించకుండా చూడాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డ, నార సంచులు వినియోగించాలని వి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛ అంబాసిడర్లు డా.పి.విశ్వనాథం, ప్రొఫెసర్ జి.యస్.ఎన్.రాజు, పి.ఎల్.కె.మూర్తి, తదితరులు ప్లాస్టిక్ అనర్థాలగురించి చైతన్యవంతం చేశారు. సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఏపిడి నాగమణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూన్ 30 లోగా అపరాధరుసుం లేకుండా ఆస్తిపన్ను చెల్లించండి

- కమిషనర్ హరినారాయణన్

- జూన్ 30 వ తేదిలోగా ఆస్తిపన్ను, నీటిఛార్జీలు చెల్లించండి
- జూన్ 24వ తేది ఆదివారం ప్రధానకార్యాలయం, జోనల్ కార్యాలయాలలో సౌకర్యం కేంద్రాలు
- పన్నులు చెల్లించండి - జివియంసి అభివృద్ధికి దోహదపడండి

విశాఖపట్నం, జూన్ 21 :- జివియంసికి చెందిన బకాయిదారులు ఆస్తిపన్ను నీటి ఛార్జీలను జూన్ 30వ తేదిలోగా ఎటువంటి అపరాధ రుసుం(వడ్డీ) లేకుండా చెల్లించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జూన్ 24వ తేది ఆదివారం సెలవు దినమైనప్పటికి జివియంసి ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ సౌకర్యం సెంటర్లలో చెల్లించవచ్చునని తెలిపారు. కావున సకాలంలో పన్నులు చెల్లించి జివియంసి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

## డ్రై డే పాటించండి - డెంగూ, మలేరియా నివారించండి

- కమిషనర్ హరినారాయణన్

· జివియంసి పరిధిలోని ప్రజలు వారానికి ఒకరోజు డ్రై డే పాటించడం ద్వారా డెంగూ, మలేరియా వ్యాధులను నివారించవచ్చునని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

డెంగూ జ్వర కారక క్రిమి ఏడిస్ ఈజిప్టి జాతి దోమ ద్వారా వ్యాధి సంక్రమిస్తుంది. ఈ దోమలు పగటిపూట ఇంటిలోని ఫ్రిజ్, ఖాళీసీసాలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లు, ట్యూబులు ఆర్నమెంటల్ ప్లాంట్స్‌లో ఉంటాయి.

ఇంటి లోపల - బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధి సోకకుండా నివారించవచ్చును. దోమ కుట్టిన 5-8 రోజులకు వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. జ్వరం 24 గంటలలో తగ్గకపోతే రక్త పరీక్ష చేయించుకొని, చికిత్స చేయించుకోవాలి.

ముందు జాగ్రత్తగా ప్రతి గృహిణి తన ఇంటిలోని నీటి తొట్టెలను ఖాళీ చేసి మరల తాజా నీటితో నింపుకోవాలి. ఇంటిపై వాటర్ ట్యాంకులకు మూతలు బిగించాలి. ఇంట్లోని ఏసిలు, ఎయిర్ కూలర్స్, ఫ్రిజ్, ఫ్లవర్ వాజ్‌లు, మనీప్లాంట్‌లోని నీటిని మూడురోజులకు ఒకసారి పారబోసి నింపుకోవాలి.

డెంగూ నిర్ధారణ పరీక్షలు కె.జి.హెచ్‌లోనే చేసే అవకాశం ఉన్నందున డాక్టర్ సలహాతో నిర్ధారణ గావించుకొని చికిత్స పొందాలి.

కావున ప్రజలు అప్రమత్తతతో కొంచెం శ్రమపడితే అనారోగ్యానికి గురవకుండాఆరోగ్య విశాఖకు దోహదపడతారని పేర్కొన్నారు.



## విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా గడపాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

- ఒకేరోజు 54 మంది రిటైర్ కావడం ఒక రికార్డ్
- అందరి విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా గడపాలి
- సర్వీసులో చేరిననాడే పదవీ విరమణ తప్పదు
- మీ సేవలు అభినందనీయం

- జివియంసిలో అనేక సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అవుతున్న 54 మంది విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవుతున్న 54 మందిని శనివారం ఆయన అబినందించి సన్మానించారు. ఒకేరోజు 54 మంది రిటైర్ కావడం ఒక రికార్డ్‌గా అభివర్ణించారు. అందరి విశ్రాంతజీవితం హాయిగా, ఆరోగ్యంగా గడవాలని భగవంతుడు సంపూర్ణఆయురారోగ్యాలను ప్రసాదించాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీవిరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు.

గుర్తింపు యూనియన్ నాయకులు ఆనందరావు, వివిధ శాఖల అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు రెలిపారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in